శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## రీసర్వే రికార్డులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**అల్లూరు, జులై 11 ప్రభాతవార్త** అల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో భూముల రీసర్వే రికార్డులను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కావలి ఆర్డీవో శీనానాయక్, తహశీల్దార్ చంద్రశేఖర్‌లతో భూముల రీసర్వేపై చర్చించారు. రీసర్వే పనులపై అలసత్వం వహిస్తున్న డిప్యూటీ తహశీల్దార్ సైమన్‌బాబును రికార్డుల వివరాలు అడుగుతూ మందలించారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో జడ్పీచైర్‌పర్సన్



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 11 ,ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ మండలం గొల్లకందుకూరు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంగళవారం జిల్లా ప్రజాపరిషత్ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక నెల రోజుల పాటు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సర్టిఫికేట్లు (లేదా) పత్రాలు సంబంధిత సమస్యల సత్వర పరిష్కారం కోసం నాలుగు వారాల వ్యవధిలో మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయాలలో శిబిరాలు నిర్వహించి పరిష్కరించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ అధికారులకు సహకరించి మీ సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి వాటిని ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులందరూ అధికారులతో సమన్వయంగా పనిచేసి, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చేయాల్సిందిగా, తద్వారా మన ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్డీఓ, ఎంపీడీఓ, మండల అధికారులు, ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు, గొల్ల కందుకూరు సర్పంచ్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## భర్త కావాలంటూ భార్య ఆందోళన



**కలిగిరిజూలై11, ప్రభాతవార్త;** అధిక కట్నం కోసం మొదటిబార్యకుతెలియకుండా మరొకరిని పెళ్లి చేసుకున్న భర్త ఇంటి ఎదుట మొదటి భార్య ధర్నాకు దిగింది. ఏయస్‌పేట మండలం వేల్పులగుంటకు చెందిన తలారి లక్ష్మికి అదేగ్రామానికి చెందిన(మద్రాస్‌లో కాపురం)తలారి దొరబాబుతో 7సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వివాహానంతరం వారికుటుంభం మద్రాసులో కాపురం ఉంటున్నారు. 4సంవత్సరాలు సజావుగా సాగిన వీరి కాపురంలో లక్ష్మి అత్త నుండి గొడవలు మొదలయ్యాయి. దీనితో బర్త తగాదపడి లక్ష్మిని తల్లిదండ్రులవద్దకు చేర్చాడు. కొద్దిరోజుల తరువాత కాపురానికి తీసుకెళ్లారు. 2లక్షలు డబ్బులు కావాలని బర్త వేదించ సాగాడు. ఈక్రమంలో కాపురంలో గొడవలు, తననుకొట్టేవారని అత్తగారింటో బాదలు అదికమైనాయన్నారు. ఈ క్రమంలోనే కనోనా రావడంతో మరలా తనను తమ గ్రామమైన వేల్పులగుంటలో వదిలి వెళ్లినారన్నారు. అప్పటనుండి తనను కాపురానికి తీసుకుపోలేదన్నారు. తాను తల్లిదండ్రుల వద్ద ఉండడంతో తన బర్త దొరబాబు కలిగిరి మండలంలోని క్రిష్టారెడ్డిపాలెం పంచాయితీ నడిం మాదిగపాలెంకుచెందిన యువతితో వివాహం చేసుకుంటున్నట్లు తెలుసుకొని ఏయస్‌పేట పోలీస్ స్టేషన్లో కేసుపెట్టండం జరిగిందన్నారు. దానితో అక్కడిసిఐ తనబర్తను పిలిసి మందలంచడమేకాకుండా మొదటి బార్యఉండగా రెండవ పెళ్లి చేసుకోరాదనితన చేత పెండ్లి చేసుకోనని స్టేటమెంట్ తీసుకున్నారన్నారు. తరువాతకూడాతనను కాపురం చేయనీయకుండా కాపురానికి రానీయలేదన్నారు. ఇది ఇలా ఉంటే తాను రహస్యంగా నడిం మాదిగపాలెంకు చెందిన యువతిని రహస్యంగా పెళ్లిచేసుకొని ఒక బిడ్డనుకూడా కన్నాడని తెలిసిందని, తన భర్తను కలవడానికి ఇక్కడికి వచ్చామన్నారు. అయినా రెందవ బార్య ఇంటిలోఉండి బయటకు రాకపోవడంతో న్యాయంకోసం ఆఇంటిముందు దర్నా చేస్తున్నామన్నారు. అధికారులైనా తాను ఉండగా రెందవ బార్యను చేసుకున్న తన బర్తను తనతో కాపురం చేంచాలని అదికారులు తనకున్యాయం చేయాలని కోరారు.

## జగనన్న కాలనీల నిర్మాణాలపై సమీక్షించిన కమీషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 11, ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని లే అవుట్లలోని జగనన్న కాలనీల నిర్మాణాలపై సమీక్షా సమవేశాన్ని కార్యాలయంలోని ఏపీజే అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న కమీషనర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ జగనన్న కాలనీ లేఅవుట్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర వసతులను కల్పించేందుకు అదనపు కార్మికులతో నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు.

వందశాతం నిర్మాణ పనులు పూర్తయిన గృహాలను వెంటనే లబ్దిదారులకు అందజేయాలని సూచించారు. రూఫ్ నిర్మాణం పూర్తయిన గృహాలకు స్వయం సహాయక గ్రూపుల ద్వారా రుణాన్ని వడ్డీ లేకుండా అందించనున్నామని, ఆ మొత్తంలో ఫినిషింగ్ పనులను పూర్తి చేసి గృహాలను లబ్దిదారులకు అందిస్తామని తెలిపారు. లోన్ తీసుకునేందుకు అర్హులైన లబ్దిదారులకు రుణాలు మంజూరును సులభతరం చేయాలని సూచించారు. రుణాల మంజూరులో తలెత్తే వివిధ సందేహాలను నివృత్తి చేసి లోన్ అందించేందుకు మెప్మా విభాగం పూర్తిగా సహకరించాలని సూచించారు. లోన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు లబ్దిదారులను, బ్యాంకర్లతో అనుసంధానించి రుణాలు మంజూరు అయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్, వీధి దీపాలు, సీసీ కెమెరాలు, మంచినీరు. డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటలి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్దిదారులకు గృహాలను కేటాయించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ, డీఈ, ఏఈలు, డీసీఓ, సీఎంఎంలు, నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చరిత్రలో యువగళం ఒక మైలురాయి



**నెల్లూరు జూలై 11, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చరిత్రలో ఒక మైలురాయిలా నిలవనుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఉద్ఘాటించారు. నారాలోకేష్ రెండువేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న తరుణంలో దానికి మద్ధతుగా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద నుండి నవాబ్‌పేట వరకు సంఘీభావ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ పాదయాత్రను అడ్డుకునేందుకు జగన్ చీకటి జీవోలను తెచ్చి ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాదయాత్రను ఆపలేకపోయారన్నారు. యాత్రను చూసి జగన్‌కి ఆయన పార్టీ నేతలకు ప్యాంట్లు తడిచిపోతున్నాయన్నారు. నందమూరి, నారా కుటుంబం మొత్తం రాష్ట్ర ప్రజల కోసం అంకితం అయిపోయారన్నారు. ఏ ఊరుకు వెళ్ళినా లోకేష్‌కు ప్రజలు నీరాజనాలు పడుతున్నారని తెలిపారు. వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలోకి రావడానికి క్యూలో ఉన్నారని, మంచిరోజు చూసి వైసీపీను ఖాళీ చేస్తామన్నారు. అనిల్ అవినీతిపై అసంతృప్తిలో ఉన్నారన్నారు. అనిల్ నగర టిక్కెట్టు లేదని గ్రహించిన ఇతర రాష్ట్రాల్లో వ్యాపారాలు ప్రారంభించి ఇళ్ళు నిర్మించారని దేవుడి ముందు దొంగ ప్రమాణాలు చేస్తున్నాడని తీవ్రస్థాయిలో ఆరోపించారు. అనిల్ టిడ్కో ఇళ్ళపై స్టే తీసుకుని దేవాలయం బయట దొంగ ప్రమాణం చేశారని దమ్ముంటే ఇళ్ళపై స్టే విషయంలో కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధమాని కోటంరెడ్డి సవాల్ విసిరారు. నన్ను కారుతో గుద్దించిన చిన్నపిల్లాడిని ఏమీ చేయలేకపోయానని అనిల్ అన్నారని, కొడికత్తి డ్రామా వేసిన పిల్లాడిని మీరేం చేశారని ప్రశ్నించాడు. నేను గుద్దిన వాడ్ని గుద్దించిన వాడ్ని ఏం చేయబోతున్నానో భవిష్యత్తులో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, నగర నియోజకవర్గ పరిశీలకులు కరిముల్లా, ముప్పాళ్ళ విజేతరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, నగర అధ్యక్షుడు మామిడాల మధు, ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్, కప్పిర శ్రీనివాసులు, అజయ్‌రెడ్డి, ప్రశాంత్, అన్నంగి ప్రసాద్, కె ప్రవీణ్, పి శైలజ, రమణయ్య, కోకు మహేందర్‌రెడ్డి అలియాస్ చిన్నబ్బయ్య, మొయినుద్దీన్, కప్పిర రేవతి, కమ్మ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## రంగనాధస్వామి ఆలయంలో ఏసీబీ తనిఖీలు

**నెల్లూరు క్రైమ్, జూలై 11, ప్రభాతవార్త** నగరంలోని రంగనాయకులపేటలో శతాబ్దాల చరిత్ర కలిగినటువంటి రంగనాధస్వామి ఆలయంలో నిధులు దుర్వినియోగంపై ఫిర్యాదులు రావడంతో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా గోశాల, దేవాలయ నిధుల వినియోగం, స్వామివారి బంగారు వెండి ఆభరణాలు తనిఖీ చేయడం జరిగింది. అవినీతి నిరోధక శాఖ అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఆలయంలో అవినీతి శాఖాధికారులు దాడులు నిర్వహించడంతో నంగరంలోని ప్రజలు, భక్తులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.

## శిశు సంరక్షణ సేవలు పటిష్టంగా అమలు జరగాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 11, ప్రభాతవార్త** జిల్లాలో మాతా శిశు సంరక్షణ సేవలు పటిష్టంగా అమలు జరగాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశమై జిల్లాలో మాతా శిశు సంరక్షణ సేవల్లో భాగంగా ఆర్సీ హెచ్ పోర్టల్‌లో గర్భిణీ స్త్రీలు, పిల్లల నమోదులు, గర్భిణీలకు ఎఎన్‌సీ చెకప్‌లు, ఐఎఫ్ఏ టాబ్లెట్‌లు, కాల్షియం, టాబ్లెట్‌లు, టీటీ ఇంజెక్షన్ పంపిణీ నమోదు, హెచ్‌బీ టెస్టింగ్, ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్‌లు, రక్తమార్పిడులు, హైరిస్క్ గర్భిణీ స్త్రీలు, బర్త్ ప్లానింగ్, రవాణా, అర్హులైన జంట ట్రాకింగ్, చైల్డ్ ఇమ్యునైజేషన్ సేవలు, జననీ సురక్ష యోజన పథకం అమలు తదితర అంశాలపై0 సమీక్షించి వైద్య సేవల అమలుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతా శిశు సంరక్షణ సేవలు నూటికి నూరుశాతం పటిష్టంగా అమలు చేయడంతో పాటు సంబంధిత సేవల వివరాలను నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. మాతా శిశు సంరక్షణ సేవలు ఖచ్చితంగా అమలు జరిగేలా క్షేత్ర స్థాయిలో వైద్యాధికారుల పనితీరును తరచూ సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ పెంచలయ్య, డీసీహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్, వైద్య సేవల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా బియ్యం రవాణా చేస్తున్న లారీ సీజ్



**కోవూరు జూలై 11 ప్రభాతవార్త :** విజిలెన్స్ , సివిల్ సప్లయిస్ అధికారులు దాడులు చేస్తున్నా అక్రమ పీడీఎస్ బియ్యం రవాణా యథావిధిగా కొనసాగుతూనే ఉంది. తాజీగా జాతీయ రహదారి కామాక్షితాయి హోటల్ సమీపంలో ఆగి ఉన్న లారీని జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి వెంకటేశ్వర్లు పరిశీలించారు.

పల్నాడు జిల్లా సత్తెనపల్లి నుంచి నూకల పేరుతో మూడు వందల బస్తాల పీడీఎస్ బియ్యం కృష్ణపట్నం పోర్టుకు రవాణా అవుతున్నాయి. ఈ బియ్యం విలువ సుమారు 11 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

ఈ మేరకు 6ఏ కేసు నమోదు చేసి పట్టుకున్న లారీని బియ్యంతో సహా కోవూరు మండలం ఇనమడుగులోని సివిల్ సప్లయిస్ గోదాముకు తరలించారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ బాల కోటమ్మ, ఏఎస్‌వో అంకయ్య, తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా కలిగిరమ్మ తిరునాళ్ల



**కలిగిరి,జూలై11, ప్రభాతవార్త;** కలిగిరి గ్రామ దేవత శ్రీ కలిగిరమ్మ తిరుణాళ్ల గత మూడురోజులుగా అంగరంగ వైభంగా జరుగుతున్నాయి. ఆదివారం నిలుపుతో మొదలైన తిరుణాళ్ల గత మూడురోజులుగా జరుగుతున్నాయి. సోమవారం పుట్టినిల్లుఐన పాపన వారి ఇంట(పాపన ముసిలిపాలెం) లో పూజలందుకున్నారు. మంగళవారం అత్తగారిల్లుఐన జిర్రావారి ఇంట(జిర్రావాలిపాలెంలో) అమ్మవారు పూజలు అందుకోవడమే కాకుండా గ్రామంలో అమ్మవారికి పూజలు, గ్రాముత్సోహం, అన్నదానం, సాంస్కృతి కార్యక్రమాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఇక బుదవారం అమ్మవారి నెలవు ఐన కలిగిరిలో ప్రత్యేక పూజలు తదితరులు జరుపుకుంటారు. 5రోజులపాటు జరిపే ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

## వాలంటీర్ల ముసుగులో కొందరు వైకాపా కార్యకర్తల దౌర్జన్యాలు



**నెల్లూరు,జులై11 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వైకాపా కార్యకర్తలు వాలంటీర్ల ముసుగులో గౌర్జనా య్యలకు పాల్పడుతున్నారని జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని జనసేన జిల్లా ప్రధానకార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతు తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ప్రజలపై దౌర్జన్యాలయు పాల్పడుతు వారిని ఇబ్బందులకు గురిచేసే వారిని ఉద్దేశించి అన్నారే తప్ప అ మాటాలు అందరూ వాలంటీర్లకు వర్తించవన్నారు. కావాలనే తమ అధినేత వాఖ్యలను వక్రీకరిస్తున్నారన్నారు. వాలంటీర్లను వైకాపా నాయకులు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల వ్యక్తిగత సమాచారం వాలంటీర్ల వద్ద ఉందని దానిని దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని మాత్రమే తమ నేత వాపోయారని స్పష్టంచేశారు. కొన్ని ప్రాంతాల్లో వాలంటీర్లు తమ వద్దనున్న సమాచారాన్ని దుర్వినియోగపరిచారని, మరికొన్ని చోట్ల ప్రజలకు పంచాల్సిన పెన్షన్ నగదుతో వాలంటీర్లు ఉడాయించిన సంఘటనలు కొకోల్లలన్నారు. వైకాపా పార్టీ సమావేశాలు, సభలకు ప్రజలు రాకుంటే సంక్షేమాలు రద్దుచేస్తా మంటూ కొందరు వాలంటీర్లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని వైకాపా నాయకులు, వాలంటీర్లు ఐప్యాక్ టీములకు అందిస్తున్నారని ఆరోపించారు. ఇది సరైన పద్దది కాద న్నారు. నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు ఎన్నికల్లో 151 ఎమ్మెల్యే స్థానాలు సాధించిన వైకాపా పాలనలో తీవ్రవైఫ్యల ం చెందిందన్నారు. వాలంటీర్ల వ్యవస్థలో లోపాలను తమ అధినేత ఎత్తి చూపా రే తప్ప ఏ వాలంటీరును వ్యక్తిగతంగా విమర్శించలేదని స్పష్టంచేశారు. అసాంఘి కార్య కలాపాలను కొందరు వాలం టీర్లు ప్రోత్సహించారని, అటువంటి వారిపై కేసులు కూడా నమోదుకావటం జరిగిందన్నారు. వాలంటీర్ల ముసుగులో కొందరు వైకాపా నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిల్లా కార్యదర్శి షేక్.ఆలియా, నగర కార్యదర్శి కంధర , డివిజన్ ఇన్‌చార్జ్‌లు రమణశ్రీ, శ్రీకాంత్, రేవంత్, అలేక్, ఉదయ్, కరీం, సౌమ్య, సాయి,మణి, ప్రవీణ్, మంజుల పాల్గొన్నారు.

**పవన్ చిత్రపటానికి క్షీరాభిషేకం:** తమ అధినేత పవన్‌కళ్యాణ్ వాఖ్యలను వక్రీకరించి ఆయన దిష్టిబోమ్మలను తగలబెట్టడాన్ని నిరశిస్తూ మంగళవారం జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో జనసేనాని పవన్ చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబులు మహిళా నాయకులతో కలిసి పాలతో అబిషేకం చేశారు.

## మౌలానా అబ్దుల్‌పై హత్య కేసు నమోదు చేయాలి



**నెల్లూరు జూలై 11, ప్రభాతవార్త-వైద్యం:** దేశ ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రులను అమిత్‌షాలను చంపుతానని అన్న ఎన్‌డిఐపీ అనే తీవ్రవాద సంస్థకు చెందిన మౌలానా అబ్దుల్‌పై తక్షణమే అటెంట్ మర్డర్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో గుండ్లపల్లి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్ మాట్లాడుతూ ఈ జిల్లాలో ఎస్‌డిపిఐ సంస్థ నగరంలోనే కాక జిల్లావ్యాప్తంగా ఆ సంస్థ కొన్ని కేంద్రాలను ఏర్పరుచుకుని తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతూ, దేశంపై విషం చిమ్ముతున్నారన్నారు. అందులో భాగంగానే నగరంలోని గాంధీబొమ్మ కూడలిలో ఆ సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ నేరుగా దేశ ప్రధాని నరేంద్రమోదీని, అమిత్‌షాలను చంపుతానంటున్నాడన్నారు. ఇలాంటి సంఘ విద్రోహక శక్తులను, తీవ్రవాదులు ఎలాంటి దేశ విద్రోహక చర్యలకు పాల్పడుతున్నా పోలీసులు నిమిత్తమాత్రులుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. జిల్లా ఎస్పీ పిట్టీ కేసులకే తగు ప్రధాన్యాతను ఇస్తూ సంఘ విద్రోహకశక్తులను గాలికి వదిలేస్తున్నాడని ఆరోపించాడు. బక్రీదు రోజున ముస్లింలు కొంతమంది గోవులకు పూజలు చేస్తుంటే మరో కొంతమంది గోహత్యలకు పాల్పడుతోందన్నారు. ఇలాంటి వాటికి పాటుపడుతున్న తీవ్రవాదులను అరెస్టు చేయకుండా ఎస్పీ ఎందుకు చోద్యం చూస్తున్నాడని, వారితో ఎస్పీ లాలూచీ పడ్డారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నగరం నడిబొడ్డున ప్రధానిని హోంమంత్రులను చంపుతానన్న వారిని మాటలను, పోలీసులు సుమోటోగా తీసుకుని తక్షణమే మౌలానాను అరెస్టు చేయాలన్నారు. ఆ తీవ్రవాద సంస్థలకు చెందిన వారు రాష్ట్ర సీఎంని సైతం అవమానకరంగా మాట్లాడుతున్నా, ఆ పార్టీ నేతలు, ప్రతిపక్ష నేతల్ని బూతులు తిడితున్నా వారిని అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యమేమిటని భరత్ ప్రశ్నించారు. పోలీసులు ఎందుకు మౌనంగా వ్యవహరిస్తున్నారని, దీని వెనుక ఎవరు ఉన్నారని ప్రశ్నిస్తూ, జిల్లాలో పోలీసు వ్యవస్థ పూర్తిగా శాంతిభద్రతల విషయంలో విఫలమైందని ఆరోపించారు. పోలీసులు ఆ సంస్థకు సంబంధించిన అధ్యక్షుడు, సభ్యులని వెంటనే అరెస్టు చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మొగరాల సురేష్, యర్రబోలు రాజేష్, కాకు విజయలక్ష్మి, పొట్లూరి శ్రీనివాసులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి దొంగల ముఠాకు దోపిడీపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు





**కావలి, జులై 11 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఆయన దొంగల ముఠాకు అడ్డగోలు దోపిడీపై వున్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంపై లేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. కావలి నియోజకవర్గం కొత్తపల్లి గ్రామంలో మంగళవారం గ్రామస్తులతో చెట్టు కింద రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తపల్లి గ్రామస్తులు నారా లోకేష్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు కల్లాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీ కాలనీలో మురుగునీరు వెళ్లే విధంగా డ్రైనేజిలు నిర్మించాలన్నారు. గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలను నివారించాలన్నారు. ఈ గ్రామంలో పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టి కాలనీలను ఏర్పాటు చేయాలన్నారు. కొత్తపల్లిలో స్మశాన వాటికను కల్పించాలన్నారు. స్పందించిన నారా లోకేష్ మాట్లాడారు. జగన్ అరాచక పాలనలో అన్ని వర్గాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు కల్లాలు ఏర్పాటు చేస్తానన్నారు. గ్రామాలలో రోడ్లు, డ్రైనేజి, స్మశానం తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇళ్లు లేని పేదలందరికి పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**లోకేష్‌ని కలిసిన రాజువారిచింతలపాళెం గ్రామస్తులు...**

యువగళం పాదయాత్రలో రాజువారిచింతలపాళెం గ్రామస్తులు నారా లోకేష్‌ని కలిసి సమస్యల్ని ఏకరవు పెడుతూ వినతి పత్రం అందజేశారు. తమ గ్రామానికి గతంలో మద్దూరుపాడు సబ్‌స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అయ్యేదని తెలిపారు. అయితే విద్యుత్ సక్రమంగా సరఫరా కాకపోవడంతో బోర్ల ద్వారా పంటలు పండించలేని పరిస్థితి వుందని వాపోయారు. ఈ సమస్యని పరిష్కరించాలని అధికారుల చుట్టు తిరగగా చోడవరం సబ్‌స్టేషన్ నుండి విద్యుత్‌ను ఇస్తున్నారని అయినా పంటలు పండించడానికి సరిపడా విద్యుత్ అందడం లేదన్నారు. మిర్చి, అరటి, మునగ, వేరుశనగ పంటలకు సకాలంలో నీరందక తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. రానున్న టిడిపి పాలనలో రాజువారిచింతలపాళెంలో సబ్‌స్టేషన్‌ను నిర్మించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్ ఈ గ్రామ ప్రజల గోడును విని స్పందించి మాట్లాడారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలన రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. గత నాలుగేళ్లుగా రైతులు నష్టాలపాలై అప్పుల్లో దేశంలోనే ఈ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిన ఘనచరిత్ర జగన్‌కు దక్కిందని ఎద్దేవ చేశారు. రైతు ఆత్మహత్యలలో ఎపి మూడవ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యలలో రెండో స్థానంలో నిలిచిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మించి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. సాగునీరు అందేలా చర్యలు చేపట్టి పంటల్ని కాపాడతామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, యువపారిశ్రామికవేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, బీద రవిచంద్ర కుటుంబ సభ్యులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష అద్భుతమైన కార్యక్రమం



**బుచ్చి జూలై 11 ప్రభాతవార్త** జగనన్న సురక్ష కార్యక్రమం ఒ అద్భుతమైన కార్యక్రమం అని కౌన్సిలర్ షేక్ షకిలాబేగం ప్రశంసించారు. 4 వ సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మా ట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ఒ అద్భుతమని అన్నారు. ఎమ్మెల్యేలని ప్రతి గడపకు పంపించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశంసించారు. అలాగే జగనన ్న సురక్ష ద్వారా ప్రజలందరికి అవసరమై సర్టిఫికేట్లు ఇచ్చిన ఘనత కూడా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ఒ చరిత్ర అని ఆమె కొనియాడారు. గత ప్రభుత్వాలు అంబులెన్స్‌లను విస్మరిస్తే మన ముఖ్యమంత్రి రెండు విడతలు రాష్ట్ర వ్యాప్తంగా కొత్త అంబులెన్స్‌లు లేటెస్టు టెక్నాలజితో తీసుకొని వచ్చారని అన్నారు. రెండో విడతలో 146 అంబులెన్స్‌లు విడుదల చేసి ఆదర్శ ముఖ్య మంత్రిగా పేరు తెచ్చుకున్నారని ఆమె ప్రశంసించారు. ఈ సందర్భంగా తహసిల్దారు సుదీర్‌బాబు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ రహమత్‌బాషా, కౌన్సిలర్ నస్రీన్, కో ఆప్షన్ మెంబర్ ఇర్షాద్, డాక్టర్ అల్లాబక్ష, పఠాన్‌మహబూబాషా, సచివాలయం సిబ్బంది, వాలింటర్లు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పధకాన్ని సద్వినియోగం చేసుకోండి



**వెంకటాచలం, జూలై 11 ప్రభాతవార్త:** రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పధకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైసిపి అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య కోరా రు. మంగళవారం వెంకటాచలం మండలంలోని కనుపూరు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్ర మంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. సర్వేపల్లిని యోజకవర్గంలో జిల్లాలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయన్నారు. ప్రతి పేద వాడికి నేరుగా ఇంటివద్దకే సంక్షేమ, అభివృద్ధి పాలన తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తహశిల్దార్ క్రిష్ణ, సర్పంచ్ నాటకం శ్రీనివా సులు, యంపీటీసి మస్తానయ్య, వివిద శాఖల అధికారులు, వైసిపి నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధీదారులు పాల్గొన్నారు.

## వాహనాలకు చలాన్ల మోత



**నెల్లూరుక్రైమ్, జూలై 11, ప్రభాతవార్త** : ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీఎ స్పీ సుభాన్ భాష ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పె క్టర్ నాగేశ్వరమ్మ నేతృత్వంలో సౌత్ ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ రహీమ్ మంగళవారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పె ండింగ్‌లో ఉన్నటువంటి చలాన్లను కట్టించేం దుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని అందు లో భాగంగానే వాహనాలు తనిఖీ చేపట్టామని ఈ తనిఖీల్లో గతంలో చలాన్లు విధించినా కూడా ఇంకను వాటిని చెల్లించకుండా తిరుగుతున్న వాహ నదారులకు చలాన్లు చెల్లించే విధంగా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీల్లో సుమారు 10 ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న మైనర్ పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై వాలింటరీల నిరసన




**ఉదయగిరి జూలై 11 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలో బిట్-1. బిట్-2, బిట్-3 సచి వాలయాల వాలం టీర్ల ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ మాట్లా డిన అనుచిత వ్యాఖ్యాలపై నిరసన కా ర్యక్రమం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వాలింటరీలు మాట్లా డుతు పవన్ క ళ్యాణ్ మహిళలను కిడ్నాప్ చేసే వారు గా, డేటా దొంగలించే తీవ్రవాదాలుగా తీవ్ర పదజాలంతో మమ్మల్ని అవమానిం చడం దారుణమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికిప్రజలకు వారదిగా ఉంటు కేవలం 5 వేల రూపాయాలు జీతాలతో సేవలు అందిస్తున్న వాలింటరీ వ్యవస్థమీద పవన్ కళ్యాణ్ వ్యాఖ్యాలు సరికావని తెలిపారు. మరోసారి పవన్ కళ్యాణ్ వాలింటర్ల మీద ఏలాంటి అనుచిత వ్యాఖ్యలు మర్యాదగా ఉండదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు గాజుల షర్‌ఫుద్దీన్, మున్నా, తదితరులు పాల్గొనా న్నరు.

## పేదల ఇండ్ల పట్టాల విషయంలో శ్వేతపత్రం విడుదల చేయాలి



**బుచ్చి జూలై 11 ప్రభాతవార్త** పేదలకు ఇచ్చిన ఇండ్ల పట్టాల పంపీణిలో విషయంలో పెద్దఎత్తున అవినీతి జరిగిందని దాని విషయం శ్వేతపత్రం విడుదల చేయాలని జనసేనపార్టీ జిల్లా ప్రదానకార్యదర్శి గునుకుల కిషోర్, బుచ్చి మండలం ఇంచార్జి మాదవ్ డిమాండ్ చేశారు. జనసేన ఆద్వర్యంలో తహసిల్దారుకి వినతి పత్రం అందజేశారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మా నాయకుడు పవన్ కళ్యాణ్‌ని విమర్శించడం విడ్డూరంగా ఉందని వారు విమర్శించారు. దివంగతనేత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి గొప్ప నేత ఆయన తనయుడు ప్రసన్నకుమార్‌రెడ్డి ఆయనపేరు చెడగొడుతున్నారని అన్నారు. వాలింటరీల చేత గొడ్డు చాకిరి చేయిస్తున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని వారు విమర్శించారు. కేవలం కొద్దిమంది వాలింటరీలు వ్యవహారిస్తున్న తీరుపైన పవన్‌కళ్యాణ్ విమర్శించారని అందర్ని కాదని అన్నారు. గతంలో సచివాలయ సిబ్బంది కొన్ని సంఘటనలలో దొరకలేదా, వాలింటరీలు కొన్ని సంఘటనలలో దొరకలేదా అని వారు ప్రశ్నించారు. పవన్‌కళ్యాణ కొందరి గురించి మాట్లాడితే దానిని భూతద్దంలో చూపించడం ఏమిటని వారు అగ్రహాం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు షారు, సాయి, ఖాసిప్, షాజహాన్, మౌనిషా, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో కోటికుంకుమార్చనకు సన్నాహాలు



**బుచ్చి జూలై 11 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో ఈనెల 19 నుండి జరగనున్న కోటికుంకుమార్చనకు సన్నాహాలు చేస్తున్నట్లు జొన న్నవాడ దేవస్ధానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు తెలిపారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహాకారంతో దాతలు చేత కోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11 రోజులు పాటు జరిగే ఈకార్యక్రమానికి భక్తులకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తు న్నట్లు తెలిపారుజ పాలక మండలి వివిధ విభాగాలుగా ఏర్పడి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు

## డికెలో ప్రపంచ జనాభా దినోత్సవం




**నెల్లూరు, జూలై11 ప్రభాతవార్త-విద్య:** నగరంలోని స్ధానిక డికె జూనియర్ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్స వాన్ని పరస్కరించుకుని ఎన్‌ఎస్‌ఎస్, సెట్నల్ ఆ ఆధ్వర్యంలో విద్యార్ధినిలను అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి, డికె జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆదూరు శ్రీనివాసులు మాట్లాడుతు జనాభా పెరుగుదల వలన కలిగే నష్టాలను వివరిం చారు. సమాజంలో స్త్రీపురుషుల నిష్పత్తి సమానంగా ఉండాలన్నారు. సెట్నల్ అధికారిణి కె.నాగరాజకుమారి మాట్లాడుతు మానవ వనరులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనాభా పెరుగుదలను అరికటా ్టల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ ఏ.మహేందర్‌రెడ్డి, గయాజ్, శ్రీనివాస్, కరుణకుమారి, ప్రసన్న, భారతి, వెంకటేశ్వర్లు, రవీంద్రనాద్, కృష్ణవేణి, సుబ్బారెడ్డి, పూర్ణచంద్రకుమారి, శైలకుమారి, జోత్స, తులసి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమాన్ని చూసే పార్టీలో చేరుతున్నారు



**కోవూరు జూలై 11 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ , అభివృద్ధి కార్యక్ర మాలు చూసి ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీ నుంచి పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు వైసీపీలో చేరుతున్నారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు పంచాయతీలోని రాళ్లమిట్ట ప్రాంతంలో భార తీయ జనతాపార్టీ సానుభూతి పరులు, 10వ వార్డు సభ్యులు సీహెచ్ కళ్యాణి, సీహెచ్ గురు ప్రసాద్, టీడీ పీకి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు కాకుమూడి పద్మమ్మ, మొత్తం వంద కుటుంబాలు ఆయా పార్టీలకు గుడ్‌బై చెప్పి మంగళవారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. వీరందిరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోటు బడ్జెట్‌లో రాష్ట్రం ఉన్నా సంక్షేమం, అభివృద్ధి ఎక్కడా ఆగలేదన్నారు. రాష్ట్రంలోని ప్రజానీకం రానున్న ఎన్నికల్లో మరలా వైసీ పీకే పట్టం కట్టాలని ఇప్పటికే తీర్మానించారన్నారు. ఇటీవల చేపట్టిన పలు సర్వేలు కూడా వైసీపీకే అను కూలంగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. త్వరలో కోవూరులో దేశం ఖాళీ అయిపో తుం దని, ఇపనపటికే అనేక మంది ఆ పార్టీకి చెందిన నాయకులు తమతో టచ్‌లో ఉన్నారన్నారు. పార్టీలో చేరే వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలో చేరేందుకు వచ్చిన వారికి ఆయా గ్రామాలకు సంబం ధించిన తమ పార్టీ నాయకులతో చర్చించి పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ నల్లపరెడ్డిల కంచుకోట కోవూరు అని ఇప్పటికే అనేక ఎన్నికలు రుజువు చేశాయని, రానున్న ఎన్నికల్లో కూడా ఈ నియోజకవర్గంలో వైసీపీ జెండా రెపరెపలాడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అంది స్తున్న వలంటీర్ల వ్యవస్థపై పవన్ కళ్యాణన అవాకులు, చవాకులు పేలడం దారుణ మన్నారు. వారు ఎన్ని మాటలు మట్లాడినా రానున్నది వైసీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ వై. విజయ, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నర సింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పార్టీ నాయకులు భాస్కర్, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్ర శేఖర్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషో ర్ సింగ్, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, బెల్లంకొండ విజయ్‌కుమార్, అత్తిపల్లి అనూప్‌రెడ్డి మల్లవరపు చిరంజీవి, అంజన్‌రావు, శ్రీనివాసులురెడ్డి, వెంకటరమణారెడ్డి, శివకుమార్‌రెడ్డి, రాజగోపాలు, క, సాయియశ్వం త్‌రెడ్డి, వంశీ, నాగ రాజు, శివాలయం చైర్మన్ సురేష్, పాటూరు మోహన్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన



**ఉదయగిరి జూలై 11 ప్రభా తవార్త** ఉదయగిరి మండలం లోని గుడినరవ తిరుమలాపురం గ్రామసచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ కృష్ణ ఆద్వర్యంలో జరి గింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధు లుగా ఉదయగిరి జడ్‌పిటిసి మోడి రామాజనే యులు, తహసిల్దారు జగదీష్‌బాబు, ఇఒపిఆ ర్‌డి, వైకాపా నా యకులు వెంకటసుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, పాల్గొన్నారు. జడ్‌పిటిసి రామాజనేయులు మాట్లాడుతు జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతి ఇంటికి సంక్షేమపథకాలు ఎలాంటి అవినీతి లేకుండా అలసత్వానికి తావు లేకుండా అందుతున్నాయని అన్నారు. ఎ వ్వరు కూడా ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా గ్రామాల లోనే సచివాలయాలు ఏర్పాటు చేసి వా లింటరీ వ్యవస్థను రూపొందించి ప్రజలకు సేవ చేస్తున్న ఏకైక ప్రభు త్వం జగన్‌మోహన్‌రెడ్డి ప్రబుత్వ అని కొనియాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పథకాలు అమలు చేసి ప్రజల మనన్నలు చోరగొన్న ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. రాబోయే రోజులలో జగన్‌మోహన్‌రెడ్డిని మరోకసారి ముఖ్యమంత్రిని చేసే భాద్యత మనందరి మీద ఉందని అన్నా రు. సచివాలయ సిబ ్బంది. గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు పంపిణీ చేసిన నారా లోకేష్



**కావలి, జూలై 11 ప్రభాతవార్త** టిడిపి జా తీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర కావలిలో 2 వేల కిలోమీటర్లకు చేరడంతో కావలి మండలంలోని కొత్తపల్లి వద్ద మంగలవారం ఏర్పాటు చేసిన పైలా న్‌ను నారా లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్రైసైకిళ్ళు, వీల్‌చైర్లు, హీయరింగ్ మిషన్లు అంద జేశారు. ప్రత్యేక శిబిరంలో వున్న దివ్యాంగు లందరిని నారా లోకేష్ పేరుపేరున పలకరించి పరికరాలు అందజేసి ఫోటో దిగారు. దివ్యాంగులకు టిడిపి ఎప్పుడు అండగా వుంటుందన్న విషయాన్ని వారికి గుర్తు చేశారు. రానున్న టిడిపి పాలనలో దివ్యాంగుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తానని హామీ ఇచ్చారు. టిడిపి విభిన్న ప్రతిభావంతుల విభాగం నాయకుడు గోనుగోంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నారా లోకేష్ ఈ వస్తువుల్ని దివ్యాంగులకు అందజేశారు. పులివెందులకు చెందిన వీరారెడ్డికి లక్ష రూసాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, ఆయన సతీమణి బీద జ్యోతి, ఆయన కుమార్తె డాక్టర్ రిషిత, యువపారిశ్రామికవేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, అల్లూరు మండల ఇన్‌చార్జ్ బీద గిరిధర్ తదితరులు పాల్గొన్నారు. **5 వేల విరాళం ఇచ్చిన దివ్యాంగుడు...** చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పెరుమాళ్ళపల్లికి చెందిన దివ్యాంగుడు జీవన్‌కుమార్‌రెడ్డి తనకు వచ్చిన పెన్షన్‌తో పాటు కొంత సొంత డబ్బు కలిపి 5 వేల రూపా యల విరాళాన్ని నారా లోకేష్‌కు అందజేశారు. గతంలో కూడా జీవన్ పార్టీకి విరాళం ఇచ్చారు. 1998 సంవత్సరంలో చంద్రబాబునాయుడు తన కాలికి శస్త్ర చికిత్స చేయించారన్నారు. చంద్రబాబును సియంగా చూడాలన్నదే తన ఆకాంక్ష అని నారా లోకేష్‌కు తెలిపారు. స్పందించిన లోకేష్ జీవన్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రపంచ జనాభా అవగాహన ర్యాలీ



**సంగం జూలై 11 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో ప్రపంచ జనాబా దినత్సోవ ర్యాలని పిహెచ్ సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ ప్రతిమ మా ట్లాడుతు చిన్న కుటుంబం చింత లు లేని కుటుంబం అని ఆమె తెలిపారు. ఆడపిల్ల అయినా మగబిడ్డ అయినా ఇద్దరు సమానమేనని అన్నా రు. బిడ్డకు బిడ్డకు ఏడమ కనీసం 3 సంవత్సరాలు ఉండాలని అన్నారు. అలా ఉన్నట్లు అయితే తల్లి ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఇద్దరు పిల్లలు అయితే వారిని బాగా చదవించి ఉన్నత స్దాయికి పంపించ వచ్చునని అన్నారు. జనాభా తగ్గితే దేశ భవిష్యత్తు కూడా బాగుంటుందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ వైద ్యశాలలో కాన్పు చేయించుకోవాలని ఆమె సూచించారు. మెడికల్ సిబ్బంది పాల్గొనా న్నరు.

## గడపగడపలో సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం



**మర్రిపాడు, జూలై11ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం డిసిపల్లి సచివాల యం పరిధిలో రెండవరోజు కోనస ము ద్రం, ఖాన్‌సాహెబ్‌పేట గ్రామాల్లో ఎమ్మె ల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా గ్రామానికి వ చ్చిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి ప్రజా ప్రతి నిధులు , నా యకులు ఘనస్వాగతం పలికి పూలమాలలతో సత్కరించి శాలు వాలతో సన్మానించారు. అనంతరం గడ పగ దపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో పర్యటించిన ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఆర్థికాభివృద్ధికోసం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు .ప్రభుత్వం ప్రతి ఇంటికి అందజేసిన సంక్షేమ పథకాలను వారికి వివరించి సమస్యల గురించి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కోన సముద్రంలో పర్యటిస్తున్న సమయంలో గ్రామానికి చెందిన కంచర్ల వెంకగరమణ తన భార్య మాధవి అనా రోగ్యం కారణంగా 25లక్షల రూపాయల వరకు ఖర్చు అయ్యిందని తమను ఆదుకోవాలని విన్నవించడంతో ముఖ్యమంత్రి సహాయనిధికి అర్హత ఉంటే తప్పక మంజూరు చేయించేలా కృషి చేస్తానన్నారు. పలువురు రెవెన్యూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంతో నెలాఖరులోగా వాలంటీర్, విఆర్‌ఓలు రెవెన్యూ సమస్యలను నమోదుచేసి జాబితాలను తమకు అందజేస్తారని, ఉన్నతాధికారులు , డివిజన్ స్థాయి అది కారులతో సమీక్షలు నిర్వహించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఖాన్ సాహెబ్‌పేటలో ఎమ్మెల్యే పర్యటిస్తున్న సమయంలో కొంతమంది రైతులు తమకు అధికారికంగా ఆయకట్టు కల్పించి సాగునీరు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన దృష్టికి తెచ్చారు. ప్రతి సంవత్సరం సేవ్‌డిక్రాప్ ద్వారా నీళ్ళు తెచ్చుకుంటూ పంటలు సాగుచేసుకుంటున్నామని ఈసమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే జిల్లా ఉన్నతాధికారులతో మాటాల్డఇ సమస్యను పరిష్క రిస్తామన్నారు. గ్రామానికి చెందిన పలువురు మహిళలు తమకు మంచినీటి సమస్య అధికంగా ఉందని, గ్రామానికి వాటర్‌ట్యాంక్ మంజూరు చేయాలని విన్నవించడంతో అధికారులను ప్రతిపాదనలు సిద్ధం చేసి తమకు తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ మస్తాన్‌ఖాన్, మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులునాయుడు , జెఐఎస్ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు కె.శ్రీనివాసులు నాయుడు , స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ రాజకీయం తెలియని అజ్ఞాతవాసి

**కలిగిరి, జూలై11, ప్రభాతవార్త;** జనసేన ఎఅధ్యక్షులు పవన్ కల్యాణ్ రాజకీయం తెలియని అజ్ఞాతవాసి అని వైసిపి ఉదయగిరి ఇన్చార్జీ మేకపాటి రాజగోపాలరెడ్డి తెలిపారు. మంగళవారం కలిగిరి మండలంలోని నాగసముద్రం సచివాలయంలో జగనన్ సురక్ష పథకం సర్టిపికేట్ల పంపిణీ కార్యక్రమానికి మేకపాటి ముక్యఅ తిధిగా పాల్గొన్నారు. వైసిప ఇన్‌ఛార్జి బాద్యతలు తీసుకున్న తరువాత మొట్టమొదటిసారిగా యమండలానికి వచ్చిన రాజగోపాలరెడ్డిని వైసిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా జరిగిన సమవేశంలో మేకపాటి మాట్లాడుతూ జగన్‌ప్రభుత్వంలో అందరికీ మంచి జరగాలని కోరుకున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గతంలో ఏప్రభుత్వ పథకాలు ప్రజలకు, ముఖ్యంగా పేదప్రజలకుఅందాలన్నా కార్యాలయాల చుట్టూ కాళరిగేలా తిరగాల్సి వచ్చేదన్నారు. అలాంటి పరిస్తితి రాకూడదనే దేశంలోనే ఎవ్వరూ ఊహించని విదంగా వాలెటీర్లు, సచివాలయ శిబనందిని, ఉద్యోగులను పంపి ప్రజలకు అవసరమైన 11రకాల సర్టిపికేట్లు నేరుగా లబ్దిదారుల ఇంటిముందు ఇస్తున్నారంటే అలాంటినాయకుని పదికాలాలపాటు ప్రజలందరూ మంచి మనస్సుతో గెలిపించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలకు అడకుండానే ఇన్ని మంచిపనులు చేస్తుంటే దానికి వాలేంటీర్లు కష్టపడి ప్రభుత్వంకోసం పనిచేస్తుంటే పవన్‌కల్యాణ్ ఒక రాజకీయంతెలియని అజ్ఞానిలా వాలెంటీర్లపై నిందలు వేయడం ప్రతిఒక్కరూ తప్పక కండించాల్సి న విషయమన్నారు. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేవిధంగా కృషిచేస్తున్న జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు ఎన్నటికీ మరచిపోరాదన్నారు. కలిగిరి జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకోసం ప్రసభుత్వం చెప్పిన విదంగా పనిచేస్తున్న వాలెంటీర్లను ఎవ్వరైనా తూలనాడితే వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ది చెబుతారన్నారు. మచ్చలేని మేకపాటి కుటుంబం పేద ప్రాంత బిడ్డల అభివృద్దికోసం వారి బావితరాల బాగుకోసంరు. 2.50కోట్లరూపాయల విలువచేసే కళాశాలను ప్రభుత్వానికి ఉచితంగా ఇచ్చి తమ దానగుణం చాటుకుందన్నారు. కలిగిరి మండలాధ్యక్షురాలు మెట్టుకూరి శిరీషారెడ్డి మాట్లాడుతూ తక్కువ గౌరవ వేతనంతో ప్రజలకోసం పార్టీకోసం పనిచేస్తున్న వాలెంటీర్లు, గృహ సారదులులకు కృతజ్ఞులు తెలుపుకుంటున్నానారు. నాగసముద్రం పంచాయితీలోఅతితక్కువ కాలంలో 809 వివిధరకాల సర్టిపికేట్లు అందజేయదానికి కృషిచేసిన అధికారులకు, సచివాలయ శిబ్బంది వాలెంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారు రామక్రిష్ణ, యంపిడిఓ కళాదర్‌రావు తదితర అధికారులు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలందరికి సంక్షేమ పధకాల ఆందజేతకే జగనన్న సురక్ష



**బొజ్జనపల్లి(రాపూరు), జూలై11ప్రభాతవార్త** గ్రామాలలోని ప్రజలందరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేపధకాలను ఆందజేసేందుకే జగనన్న సు రక్ష పధకంయొక్క ముఖ్య ఉద్దేశమని రాపూరు మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనా రా యణ రెడ్డి తెలిపారు. మంగళవారం రాపూరు మండలంలోని బొజ్జనపల్లి, గిలకపాడు సచివాల యాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్టంలోని ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక విధాలైన అభివృద్ధి సంక్షేమ పధకాలను అందిస్తున్నట్లు తెలిపారు. అయితే కోంత మందికి ఈ పథకాలలబ్ధీకి సంబందించి పలు రకాలైన ధృవీకరణ పత్రాలు లేక పోవడంతో వారు సాంకేతిక కారణాలతో అ పథకాలను పొందలేకపోతున్నారన్నారు. ఇందు కోసం అందరికి పథకాలలో బాగస్వామ్యం కల్పించేందుకు జగనన్న సురక్ష ద్వారా గ్రామాలలోప్రతి ఇంటిని వాలంటీర్లు దర్శించి అ కుటుంబంలో వారికి ఎటువంటి ధృవీకరణ పత్రాలు అవసరమో గుర్తించి సచివాలయాలద్వారా ఆ పత్రాలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. బొజ్జనపల్లి గ్రామంలో సర్పంచ్ ఏటూరు నాగభూషణం రెడ్డి, పంచాయితీ పరిధిలోని ప్రజలకు అవసరమైన ధృవీకరణ పత్రాలు ఆందజేశారు. గిలకపాడు గ్రామంలో యంపీటీసిమన్నేం సింధూజా లబ్దీదారులకు ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పుట్టంరెడ్డిక్రిష్ణా రెడ్డి, పెరిమిడి శ్రీధర్ రెడ్డి, తహశిల్దార్ వై.సుభాషిణి, యంపీడీఓ అప్పాజీ, వివిధ శాఖల అధికారులు, సచివాలయాలసిబ్బంది, వాలంటీర్లు, లబ్దీదారులు పాల్గోన్నారు.

## కూంబింగ్ ఆఫరేషన్‌లో ఎర్రచందనం దుంగలు స్వాధీనం



**రాపూరు, జూలై11ప్రభాతవార్త** తిరుపతి ఎర్రచందనం టాస్క్ పోర్స్, రాపూరు రెంజ్ అటవీ సిబ్బంది నిర్వహించిన కూభిం గ్‌లో 3 ఎర్రచందనం దుం గలు, 3, ముగ్గురు నిందితుల ను, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సం బందించి పారెస్ట్ రేంజ్ అధికారిరవీంద్ర బాబు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఎర్రచందనం టాస్క్‌పోర్స్ సిబ్బంది, రాపూరు అటవీ సిబ్బందిసోమవారం రాత్రి కూభింగ్ నిర్వహించగా తెగచర్ల చెరువు వద్ద అనుమానాస్పదంగా వున్న కారును గుర్తించి అందులోతనిఖీ చేస్తుండగా అడవిలో నుండి ముగ్గురు వ్యక్తులు ఎర్రచందనం దుంగలతో వస్తుండగా గుర్తించిన అటవీ సిబ్బందివారిని చుట్టుముట్టి వారిని అదుపులోకి తీసుకోని విచారించగా వారు తమిళనాడులోని సేలంకు చెందిన వారిగా గుర్తించినట్లుతెలిపారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అటవీరేంజ్ అధికారి రవీంద్ర బాబు తెలిపారు.

## మేజర్ పంచాయతీలలో జగనన్న సురక్ష



**బిట్రగుంట, జులై 11 ప్రభాతవార్త** బోగోలు మండలం బోగోలు, విశ్వనాధరావుపేట బిట్ 2 సచివాల యాలలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. విశ్వనాధరావుపేట పంచాయతీలో గ్రా మ సర్పంచ్ గందూరు మంజుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల తహశీల్దార్ పసుపులేటి హే మంత్‌కుమార్, ఇవోపిఆర్డి శ్రీదేవి, ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి ఎ.కె.సుందర్‌రాజ్ తదిత రులు పాల్గొని జగనన్న సురక్ష కార్యక్రమ ఆవశ్యత గురించి లబ్దిదారులకు వివరించారు. అనంతరం లబ్ది దారులకు అవసరమైన ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. బోగోలు బిట్ 2 సచివాలయంలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపిటిసి మందా కౌసల్య, వైసిపి మండల యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, మండల గృహ సారధుల కన్వీనర్ కర్తం సురేంద్రరెడ్డి తదితరులు హాజరై లబ్దిదారులకు అవసరమైన ధృవీకరణ పత్రా లు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంకా ఎవరికైనా అర్హత వుండి అందకపోతే దరఖాస్తు చేసుకుంటే ఆగస్టు 1వ తేది పథకాలు అందజేస్తారన్నారు. ఈ విషయంలో వాలంటీర్లు లబ్దిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

## అడంగల్, వన్‌బిని కంప్యూటర్‌లో తొలగించరాదు



**కావలి రూరల్, జులై 11 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఎస్సీ,ఎస్టీ దళిత, గిరిజనులకు సంబంధిం చిన అడంగళ్లు, వన్‌బి వంటి సమాచారాన్ని కంప్యూటర్‌లో తొలగించడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శీనానాయక్‌ని కలిసి ఎస్.మల్లి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అనంతరం మల్లి మాట్లాడారు. ఎస్సీ,ఎస్టీ భూములను కంప్యూటర్ నుంచి ఎందుకు తొలగించారని,రైత్వారీ పట్టా భూములు మాత్రమే ఎందుకు వున్నాయని ప్రశ్నించారు. ఎస్సీ,ఎస్టీలకు కంప్యూటర్ ద్వారా అడంగల్ రాకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే కంప్యూటర్‌లో డిఫారం పట్టాలు, సిజెఎఫ్ఎస్ భూముల సమాచారాన్ని పొందుపర్చి మీ సేవ ద్వారా ఇవ్వాలని కోరారు. మీరు మా భూములలో బలవంతంగా గ్రావెల్ తవ్వుకొని అమ్ముకోవాలంటే అమ్ముకోండి కానీ కనీసం మాకు నోటీసులు ఇచ్చి అయినా మా భూమిని స్వాధీనం చేసుకొని మాకు భూములు లేకుండా చేయండని తెలిపారు. ఇప్పటికైనా ఎస్సీ,ఎస్టీ భూముల్లో గ్రావెల్ తవ్వుకుంటూ ఈ భూములు మీవి కావని ప్రభుత్వ భూములు మావని మేము ఇష్టం వచ్చినట్లు గ్రావెల్ తవ్వుకుంటామని మమ్మల్ని జైలులో అయినా పెట్టండంటూ వాపోయారు.

## వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా గుంజి ప్రసన్నకుమార్‌రాజు



**కావలి రూరల్, జులై 11 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ సమైక్య వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా గుంజి ప్రసన్నకుమార్‌రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమైక్య వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ వడ్డెరలు విద్య, రాజకీయ పరంగా ఎదగాలని తెలిపారు. పిఎస్‌ఆర్ ఛారిట బుల్ ట్రస్ట్ ఛైర్మన్ పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ చేతుల మీదుగా గుంజి ప్రసన్నకుమార్‌రాజు నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా వడ్డెర ఐడి కార్డును అందజేసి ఆయనను దుశ్శాలువాతో సత్కరించారు. ప్రకాశం జిల్లా యూత్ అధ్యక్షులు తన్నేరు శ్రీకాంత్, కడప జిల్లా యూత్ అధ్యక్షులు పేరంగుల జగదీష్, బత్తల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి



**కందుకూరు, జూలై11, ప్రభాతవార్త** కందుకూరు పట్టణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆటో కార్మి కులకు సిఐ మం గళవారం కౌన్సిలింగ్ ఇచ్చా రు.ఈ సందర్భంగా సిఐ మా ట్లాడుతూ ఆటో కా ర్మికులు ప్రభుత్వ నిబంధ నలను కచ్చితంగా పాటించాలని యూనిఫామ్ ధరించాలని,లైసెన్స్,ఆటో ఇన్సూరెన్స్ రికార్డు సక్రమంగా ఉండా లని,ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆటోలు నడు పుకోవాలని తెలి యజేశా రు.అనంతరం కం దుకూరు పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్ సీఐటియు అనుబంధ యూ నియన్‌అధ్యక్ష కార్యదర్శులు జి.ఏ సు మల్లికార్జున్,కొత్తగా సిఐగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయ నకు పూలబొకే ఇబ్బంది జరిగింది. జి.ఏసు.శివకుమార్,దినేష్,వెంకటేశ్వ ర్లు,రా ము,మోహనరా వు,వెంకటేశ్వర్లు, దానియేలు ,చెంచురామయ్య,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ర్యాలీ



**కోవూరు జూలై 11 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగ ణంలో మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మన దేశం జనా భాలో ప్రథమ స్థానం వచ్చే పరిస్థితిలో ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పరిమిత సంతానం వైపు ప్రజలు మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నరసమ్మ, పీహెచ్ఎన్ కరుణమ్మ, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## నారాలోకేష్ 2 వేల కిలోమీటర్లు పూర్తి చేయడం అద్భుతం



**బుచ్చి జులై 11 ప్రభాతవార్త** తెలుగు దేశం జాతీయ ప్రధానకార్యదర్శి తెలుగు దేశం యువనేత 2 వేల కిలోమీటర్లు పూ ర్తి చేసిన సందర్భంగా సంఘీబావ యాత్ర ను చేపట్టడం జరిగిందని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినే ష్‌రెడ్డి తెలిపారు. పెనుబల్లి ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుండి జొన్నవాడ దేవస్థానం వరకు ఈ సంఘీబావ యాత్ర నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు నారాలోకేష్‌న్న పాదయాత్ర పూర్తి చేసిన సందర్భంగా వెయ్యి కొబ్బరికాయులు కొట్టడం జరిగిందని, నారాలోకేష్ మిగిలిన పాదయాత్ర 2 వేల కిలోమీటర్లు కూడా పూర్తి చేయాలని శ్రీజొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. నారాలోకేష్ రాష్ట్రంలో ప్రజలందరి సమస్యలు తెలుసుకుంటు ముందుకు వెళుతున్నారని ఆయనకు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని అన్నారు.జొన్నవాడ కామాక్షితాయి ఆలయం ఎంతో ప్రసిద్ది చెందిన క్షేత్రమని అటువంటి క్షేత్రంలో రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు.ఈ కార్యక్రమలో భాగంగా జొన్నవాడలో దినేష్‌రెడ్డికి గజమాలలతో ఘన సన్మానం నిర్వహించారు.ఈకార్ యక్రమంలో జొన్నవాడ గ్రామ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య మాట్లాడుతు నారాలోకేష్ 2 వేల కిలోమీటర్లు పూర్తి చేయడం అబినందనీయమని అన్నారు. దినేష్‌రెడ్డి సంఘీబావ యాత్ర చేయడం అభినందనీయమని అన్నారు. జొన్నవాడ దేవస్థానం ఛైర్మన్ అమ్మవారి ఆస్తులు కాపాడడంలో విఫలమైయ్యాడని విమర్శించారు. ఒకే ఇఒని మూడు సార్లు దేవస్థానంకి వేయించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. దేవస్థానం జొన్నవాడ పంచాయితీలో ఉంది ఆవిషయం గుర్తించుకోవాలని అన్నారు.పంచాయితీలో ఏదైనా జరిగితే సర్పంచ్‌గా మాకు చెప్పాల్సింది బోయి లేనిపోని ఫిర్యాదులు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం సర్పంచ్ అని నన్ను ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. నాపైన లేని పోని కేసులు పెట్టడం ఎంత వరకు న్యాయం మని ఆయన ఎమ్మేల్యేని ప్రశ్నించారు.మీనాయకులు చెప్పినట్లే చేయడం ఎంత వరకు సమంజసమని అని అన్నారు. ఎమ్మెల్యే ఇటువంటి వాటిని ప్రోత్స హించకూడదని అన్నారు. గ్రామంలో రాజకీయాలు చేయడం ఛైర్మన్‌కి తగదని హితువు పలికారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతు విభగం నాయకులు నెల్లూ్లరు ప్రభాకర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య, జిల్లాబిసి సంఘం బత్తలహరికృష్ణా ,విడవలూరు,కొడవలూరు,కోవూరు.,ఇందుకూరుపేట మండలాల నాయకులు అమరేం ద్రరెడ్డి, మదన్,వీరేంద్రచౌదరి,బుచ్చి మండల నాయకులు వింజం రామానాయుడు, బండ్లకొండయ్య ,పార్లమెంటరీ రజకసేవా సంఘం నాయకులు వల్లూరు శ్రీనివాసులు, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య,దుగ్గిశెట్టి హరినాద్,దొడ్ల కోదండరామిరెడ్డి,మైనార్టీనాయకులు ఖాదర్‌భాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి



**కోవూరు జూలై 11 ప్రభాతవార్త :** భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని వి ధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు లోటు బడ్జెట్‌లో ఉన్నా ముందుకు సాగుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డియే అని రాష్ట్ర వ్యవ సాయ సలహా మండలి సభ్యులు నిరంజన్ బాబురెడ్డి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పం చాయతీలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యేలకు వచ్చిన కొన్ని తెలికపాటి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలోనే ఆయన ప్రవేశపె ట్టిన జగన్న సురక్ష ద్వారా అనేక సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అవకాశం కలిగిందన్నారు. అర్హత కలిగి ఉంటే ప్రభుత్వ పథకాలు వారి ముంగిటికే వచ్చేలా ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా ప్రభుత్వ పథకాలు వారి ముంగిటికే చేరుతు న్నా యన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ పొందాలన్నా.. ప్రభుత్వ పథకాలు రావాలన్నా జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లిస్తేనే వచ్చేవన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో అర్హత ఉంటే పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. కోవూరు ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన హామీలు గానీ, పొదుపు మహిళలకు ఇచ్చిన హామీలు గానీ ఒక్కటి కూడా నెరవేర్చిన దాఖలాలు లేవ న్నారు. ప్రస్తుత ఈ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ము ఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారన్నారు. ముఖ్యమంత్రి ఏ పథకం ప్రవేశపెట్టినా అది ఒక చరిత్రే అన్నారు. జగనన్న సురక్ష ద్వారా 11 రకాల ధృవీకరణ పత్రాలను ఉచితంగా లబ్దిదారులకు అందజేస్తున్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జడ్పీటీసీ శ్రీలతలు ప్రసం గించారు. అనంతరం ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, వైసీపీ సీని యర్ నాయకులు , నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత గండవరపు వసంత్‌కుమార్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ ఛైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, కావలి డీఎల్‌డీవో కె. రాధామాధవి, సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కళ్యాణి, నేతలు సుధీర్‌రెడ్డి, నందగోపాల్‌రెడ్డి, అమర్‌రెడ్డి, నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉన్నారు.

## పవన్ కళ్యాణ్ వలంటీర్లకు బహిరంగ క్షమాపణ చెప్పాలి



**కోవూరు జూలై 11 ప్రభాతవార్త :** కరోనా సమయంలోనూ రేయి అనక పగలు అనక కష్టించి పనిచే స్తూ ప్ర భుత్వ పథకాలు అర్హత కలిగిన వారి ముంగిటికే అందజేస్తున్న వలంటీర్లపై జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల నిరసిస్తూ ఆయన వలంటీర్లకు బహిరంగ క్షమాపణ చెప్పాలని పడుగు పాడు–2 సచివాలయ వలంటీర్లు మంగళవారం పవన్‌కళ్యాణ్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి డౌన్‌డౌన్ పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కరోనా సమ యంలో చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్‌లు ఇంట్లోనే దాక్కుని ఉన్నారే తప్ప ప్రజల్లోకి రాలేదన్నారు. వలంటీర్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఈ సమయంలో వారు చేసిన సేవలు నిరుపమాణం అన్నారు. అటువంటి వలంటీర్లపై పవన్‌కళ్యాణ్ సిగ్గు ఎగ్గు లేకుండా మాట్లాడడం దారుణమన్నారు. చంద్ర బాబు నాయుడు ఇచ్చే ముడుపులకు దాసోహమై ఎవరో ఇచ్చిన స్క్రిప్టును చదువుతూ ఈ దత్త పుత్రుడు ముందుకు సాగుతున్నారన్నారు. వంటీర్లపై పవన్‌కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఆయన వచ్చిన బ హిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి పైపు పయనింపజేస్తున్న ముఖ్యమంత్రిపై కూడా పవన్‌కళ్యాణ్ తమ ఇష్టానుసారంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌కు వ్యతిరేకంగా వలంటీర్లు నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జడ్పీటీసీ శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 11, ప్రభాతవార్త** ప్రజా సమస్యలకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన జగనన్న సురక్ష పథకంతో అర్హులందరికి సంక్షేమం సాధ్యమని, పథకాన్ని సద్వి నియోగం చేసుకోవాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. స్థానిక రూరల్ నియోజకవర్గం పరిధిలో 17,28 డివిజన్‌లలోని ఆకుతోట, న్యూ మిటరీ కాలనీ ప్రాంతాలలోని సచివాలయాలు, నగర నియోజకవర్గం పరిధిలోని 4,44,47 డివిజన్‌లలోని జాకీర్ హుస్సేన్ నగర్, పాత మున్సి పల్ ఆఫీసు ప్రాంతాల్లోని సచివాలయాల్లో మంగళవారం ప్రారంభించిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా కమీషనర్ పాల్గొని మంజూరుచేసిన టోకన్ల ఆధారంగా లబ్దిదారులకు వివిద ధృవపత్రాలు అందజేశారు. అదే విధంగా జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాల్లో ఆధార్ అప్‌డేట్ సెంటర్, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నామని తెలిపారు. సచివాలయ శిబిరాలలో ఏర్పాటు చేసిన స్పందన కౌంటర్, హెల్ప్‌డెస్క్, రిజిస్ట్రేషన్ డెస్క్‌ల ద్వారా అన్ని రకాల సేవలను అందిస్తున్నామని కమీషనర్ వెల్లడించారు. వైఎస్ జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా మొత్తం11 సేవలను అందిస్తున్నామని, ఇంగ్రేటెడ్ సర్టిఫికేట్లు(కుల, నివాస, ధృవీకరణ పత్రాలు, ఆదాయ ధృవీకరణ పత్రం, జనన మరణ ధృవీకరణ పత్రాలు, ఆస్తిపన్ను పేరు మార్పులు, వివాహ ధృవీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబరు సర్టిఫికేట్లు ఆధార్ కార్డులో మొబైల్ నెంబరు అప్‌డేట్, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కటుంబ వివరాల్లో కొంత మంది సభ్యుల పేర్లు తొలగించి చేర్పు లాంటి సేవలను అందించామని కమీషనర్ వివరించారు. ఈ కార్యక్రమాల్లో నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నగర నియోజకవర్గ శాసనసభ్యులు పొలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, స్థానిక డివిజన్‌లు కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్, అదనపు కమీషనర్ డీపీఆర్‌ఓ అన్ని విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లతో మహాధర్నా



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 11, ప్రభా తవార్త** అంగన్‌వాడీ కోర్కెల దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా తమ సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లతో తమ డిమాండ్లను సాధనకై 36గంటలు నిరసన కార్యక్ర మంలో భాగంగా మంగళవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని, కనీస వేతనం అమలు చేయాలని కోరారు. 2022 ఏప్రిల్ 25 సుప్రీంకోర్టు తీర్పు ఉత్తుర్వులు ప్రకారం గ్రాడ్యూటీ ఇవ్వాలి. 2020 నుంచి జిల్లాలో అన్ని ప్రాజెక్టులలో నెలల తరబడి రావాల్సిన పెండింగ్ జీతాలు ఇవ్వాలని పీడీకు అనేక సార్లు తెలియజేశామని వివరించారు. నెలనెల జీతాలు, బిల్లులు చెల్లించి ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడి అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వైఎస్సార్ యాప్ నందు ప్రస్తుతం వచ్చిన వర్షన్ 1.2.9 దీన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు వేతనంతో సగం పెన్షన్‌తో పాటు వేతనంతో కూడిన మెడికల్ లీవులు సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. 2017 నుంచి పెండింగ్లో ఉన్న టీఏ బిల్లులు, నెలవారీగా జరిగే ప్రతి మీటింగ్‌కు టీఏ ఖచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వీసులో ఉంటూ చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా వర్తింపచేయాలన్నారు. సీనియార్టీ ప్రకారం వేతనాలు ఇచ్చి సూపర్‌వైజర్ పోస్టులకు వయో పరిమితి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే 2022లో గ్రేడ్ –2 సూపర్‌వైజర్ పోస్టుల పరీక్ష రాసి పెండింగ్‌లో మిగిలి ఉన్న 164 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. 48 సంవత్సరాలుగా గౌరవ వేతనంతో పనిచేస్తున్న అంగన్‌వాడీలను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీలకు అదనపు పనిభారం ఉన్నందున డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్లు, ఆధార్ నమోదులు స్థానిక వాలంటీర్ల ద్వారా, సచివాలయ మహిళా పోలీసుల ద్వారా చేయించాలని కోరారు. అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు సుమారు 3వేల మంది జిల్లా కలెక్టరేట్ ఎదుట చేసిన నిరసన మహాదర్నా అనంతరం డిమాండ్లతో కూడిన అర్జీ జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ ధర్నాకు సంఘీభావంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్, పండ్ల మార్కెట్ యూనియన్, డిప్యూటీ మాజీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్ కుమార్, సుజాతమ్మ, రెహనాబేగం, కొండమ్మ, విజయమ్మ, శేషమ్మ, కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

## పెన్నానదిలో చికెన్ వ్యర్థాల డ్రమ్ముల క్లీనింగ్



**సంగం జులై 11 ప్రభాతవార్త** సంగం మండలానికి నిత్యం వందల టన్నుల చికెన్ వ్యర్థాలు చేపలగుంటలలో వేసేందుకు దిగుమతి అవుతున్నాయి. అన్నారెడ్డిపాళెం, పల్లి పాళెం,దువ్వూరు, సిద్దీపురం,వంగల్లు తది తర గ్రామాలకు నిత్యం వందల టను ్నలు చికెన్ వేస్టేజి దిగుమతి కాగా దానిని చేపలగుంటలలో వేసి భరిం చరాని దుర్వాసన వచ్చే విధంగా చేస్తున్నారు.ఇదంతా ఒక ఎత్తు అయితేలారీలలో వేస్టేజి తీసుకొని వచ్చిన డ్రమ్ములలో ఉన్న వ్యర్థాలను పెన్నానదిలో పోసి డ్రమ్ములు కడుగుతున్నారు. పెనా ్ననదిలో చికెన్ వేస్టేజి డ్ర మ్ములు కడుగుతుండడంతో ఆనీటిని నదిపరివాహాప్రాంతల గ్రామాలకు చెందిన మూగజీవాలు త్రాగి ఆనా రోగ్యాల పాలౌతున్నాయి. ఇంత జరుగుతున్న ఫిషరీస్ డిపార్టమెంట్ అప్పుడప్పుడు కంటి తుడుపుగా ఒకటి రెండు వాహనాలు ఆపి కేసులు వ్రాసి మమా అని పించుకుంటున్నారు. బెంగుళూరు,చెన్నై తదితర పట్టణాల నుండి ఈ వేస్టేజి నిత్యం సంగం మండలంతోపాటు బుచ్చి మండలాలకు కూడా పెద్దఎత్తున వస్తున్నాయి. గ్రామాలకు పక్కనే గుంటలు వుండడంతో ప్రజలు వాసన పీల్చలేక అనారోగ్యాలపాలౌతున్నారు. మీరైనా దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టి చేపలగుంటలకు వేస్టేజి రాకుండా అరికట్టాలని ఆయా గ్రామాలు ప్రజలు కోరుతున్నారు.

## జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం



**సంగం జులై 11 ప్రభాతవార్త** జగనన్న సురక్ష కార యక్రమంతో ప్రజలకు సమస్యలు వెంటనే పరిష్కారం అవుతున్నాయని వెంగారెడ్డిపాళెం గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి,సిద్దీపురం సర్పంచ్ బండ్ల ప్రసునా ప్రశంసించారు.సిద్దీపురం సచివాలయం పరిధి లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు మాట్లాడుతు భారతదేశంలో ఇటువంటి ముఖ్యమంత్రి లేరని ప్రశంసించారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసినా ఒ అద్భుతమని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్వే చేసి 11 సర్టిఫికేట్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. లబ్దిదారులకు సర్టిఫికేట్లు అందజేశారు .ఎంపిడిఒ గోపి, తహసిల్దారు అశోక్,డిపూ ్యటి తహసిల్దారు ప్రవీణ్, అగ్రికల్చర్‌ఏఒ శ్రీహరి,ఇరిగేషన్ ఏఇ కృష్ణ య్య ,ఆర్‌డబ్లూ ్యఎస్ ఏఇ బ్రహ్మయ్య, హౌసింగ్ ఏఇ ఖరిముల్లా, ఇఒపిఆర్‌డి శ్రీకాంత్ ,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ,సెక్రటరీ శ్రీనివాసులు, అరుణ,వైసిపినాయకులు చంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది,వాలింటరీలు పాల్గొన్నారు.

## సేకరణ వాహనాలకు తడి, పొడి చెత్తను విడిగా అందించండి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 11, ప్రభాతవార్త** నెల్లూ ్లరు నగర పాలక సంస్థ ప్రణాళిక బద్దంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణలో వాహ నాలకు తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశద్య నిర్వహణకు సహకరించాలని కమీషనర్ వికాస్ మర్మత్ సూచించారు. పారిశుధ్య నిర్వహన పనుల పర్యవేక్షణలో భాగంగా 47వ డివిజన్ కోటమిట్ట తదితర ప్రాంతాలో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమీషనర్ మంగళవారం ఉదయం 6.30గంటలకు పర్యవేక్షించారు. డివిజన్ పరిధిలో కుక్కల సంచారం ఎక్కువగా ఉన్నందున సమస్యలపై స్థానికుల ఫిర్యాదును కమీషనర్ పరిశీలిం చారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అధికారులను కమీషనర్ ఆదేశించారు. కొన్ని వీధు ల్లో చెత్తను రోడ్లపై వేయడాన్ని గమనించి కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలను శుభ్రం చేసి అ క్కడ వ్యర్థాలు వేయకుండా సమీప ప్రజలకు అవగాహన పెంచాలని శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న దుకాణాల నిర్వహకులతో మాట్లాడుతూ ప్రతి దుకాణం వద్ద డస్ట్‌బిన్‌లను నిర్వాహకులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని వ్యవర్థాలను డ్రైను కాలువల్లో వేయరాదని సూచించారు. ప్రతి దుకాణం బయట తడి, పొడిచెత్త సేకరణకు విధిగా డస్ట్ బిన్‌లను తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. డస్ట్‌బిన్ లను ప్రజలకు కనిపించేలా షాపుల ప్రాంగణాల్లో ఉంచి, ఖాతాదారులు తప్పనిసరిగా కనిపించేలా షాపుల ప్రాంగణాల్లో ఉంచి, ఖాతాదారులు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. షాపుల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే షాపు నిర్వాహకునికి జరిమాన విదిస్తామని కమీషనర్ హెచ్చరించారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తంగా ఉన్న అన్ని డ్రైన్లు కాలువల్లో పూడిక తీత పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, సిల్టు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయాల కార్యదర్శులను కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి, సూపర్‌వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాపిటల్ మార్కెట్‌పై అవగాహన సదస్సు



**కోవూరు జూలై 11 ప్రభాతవార్త :** కోవూరు మం డలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజ నీరింగ్ కళాశా లలో ఎన్ఎస్ఈ , సెబీ , ఎన్ఎస్ డీఎల్ సంయుక్త సహకారంతో కాపిటల్ మార్కెట్‌పై అవగాహన సద స్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సెబీ అసిస్టెంట్ జీఎం ఇ. ఎలంగో మాట్లాడుతూ కాపిటల్ మార్కెట్‌లోని మెళుకువలు, ఒడిదుడుకులపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకో వాలన్నారు. వీటితో పాటు మ్యూచివల్ ఫండ్స్ షేర్ మార్కెట్, తదితర వాటిపై డిమాండ్, అకౌంట్ తదితర విషయాలపై అధ్యాపక బృందానికి సమగ్రంగా వివరించారు. ఎన్ఎస్ఈ సీనియర్ మేనేజర్ కృపా శంకర్, ఎన్ఎస్‌డీఎల్ అసిస్టెంట్ మేనేజర్ స్వప్నిల్ పుష్పాల , కళాశాల డైరెక్టర్ సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, ఐఐసీసీ కన్వీనర్ పి. చక్రపాణి, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

**IN THE COURT OF THE HO'BLE XVII ADDL. SENIOR CIVIL JUDGECITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S. No. 204 OF 2020**
Between:
Patharlapalli Srinivasa Rao ....**Plaintiff**
**AND**
Raparala Chandra Sekhar ...**Defendant**
To
Raparala Chandra Sekhar S/o. late R.C.Chowdary Aged about 55 years, Occ: Business R/o. D.No.25-2-485, Chaitanyapuri Colony A. K. Nagar, NELLORE Nellore District, Andhra Pradesh-524004
Please take notice that the Plaintiff has filed the above suit against you for Recovery of an amount of **Rs.21,75,000/-**. And the same is posted on 07.08.2023 for your appearance before the Hon'ble XVII Addl. Senior Civil Judge, City Civil Court, at Hyderabad, Telangana at **10.30 a.m.** either in person or through an advocate, failing which the matter will be decided basing on the documents available on record. Hence this notice.
**// BY ORDER OF THE COURT//**
**N. KUMARA SWAMY**
Advocate
Plot No.24&25, Flat No.303, Sri Sai Shivani Residential Complex, Opp: Jana Priya Soudha, Matha Laxmi Nagar, Saroornagar Hyderabad-500060, Telangana
**Mobile No.94402 70878**

## అశేష జనవాహిని మధ్య సాగిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర



**కావలి రూరల్, జులై 11 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలంలో మంగళవారం అశేష జనవాహిని మధ్య తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సిరిపురం క్రాస్‌రోడ్డు నుండి జనప్రవాహంలా సాగింది. కావలి రూరల్ మండలం రాజువారిచింతలపాళెం వద్ద కావలి నియోజకవర్గంలో సాగిన పాదయాత్ర ముగిసింది. ఈ పాదయాత్ర కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కనీవినీ ఎరుగని రీతిలో సాగింది. దారి పొడవునా వివిధ కళాకారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు, బాణాసంచా శబ్దాలు, భారీ ఫ్లెక్సీలు, పూలజల్లులతో అందరిని ఆకట్టుకుంది. మహిళలు, యువకులు నారా లోకేష్‌ను చూసేందుకు, కరచాలనం చేసేందుకు, ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీలు పడ్డారు. వివిధ సెంటర్లలో మహిళలు హారతులు ఇచ్చి దిష్టి తీయడంతో పోటీలు పడ్డారు. ఈ పాదయాత్ర పూర్తయ్యేంత వరకు కావలి-కొత్తపల్లి రహదారి ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. ప్రతి సెంటర్‌లో క్రేన్ల సహాయంతో భారీ గజమాలలు వేసి వారి అభిమాన నాయకుడికి నీరాజనాలు పలికారు. వికలాంగులు, వృద్ధులు కూడా మేము సైతం అంటూ పాదయాత్రలో నారా లోకేష్‌బాబుకి సంఘీభావం తెలుపుతూ అడుగులో అడుగు వేశారు. ప్రజలు పలు సమస్యలను అర్జీల రూపంలో నారా లోకేష్‌కు అందించారు. ఈ పాదయాత్రకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కావలి రూరల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవుల రామకృష్ణ, ఉప్పాల వెంకట్రావు, జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుర్రం సునీల్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 16న వలేటివారిపాలెంలో లోకేష్ బహిరంగసభ



**వలేటివారిపాలెం జులై 11, ప్రభాతవార్త** ఈ నెల 16వ తేది సాయంత్రం వలేటివారి పాలెంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా బహిరంగసభ నిర్వహించనున్నట్లు తెదేపా కందుకూరు ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఇందుకు సంబందించిన షెడ్యూల్‌ను మంగళవారం ఆయన వలేటివారి పాలెంలో ప్రభాత వార్తతో వెల్లడించారు. పర్యటన ఏర్పాట్లును పలువురు నేతలతో కలిసి ఇంటూరి పర్యవేక్షించారు. 15వ తేది శనివారం ఉదయం లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజక్టు వద్ద నియోజకవర్గంలోనికి పాదయాత్ర ప్రవేశిస్తుందన్నారు. అక్కడ నుంచి సాదరంగా మండలంలోకి పాదయాత్రను మంగళవాయిద్యాలు, మేళతాళాలతో ఘనంగా స్వాగతించనున్నట్లు తెలిపారు. మద్యాహ్నం 1గ॥కు జంపాలవారిపాలెం వద్ద భోజనవిరామము అనంతరం తిరిగి పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. లింగసముద్రం మండల పర్యటన అనంతరం సాయంకాలం వలేటవారిపాలెం మండలంలోని ప్రవేశించనున్నట్లు చెప్పారు. రాత్రి 8గ॥లకు గాందినగర్ సమీపాన బస చేస్తారన్నారు. పాదయాత్ర సందర్భంగా వివిద వర్గాల ప్రజల సమస్యలుపై వినతిపత్రాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. అనంతరం వలేటివారిపాలెంలో బహిరంగసభలో ప్రసంగించనున్నట్లు ఇంటూరి తెలిపారు. రాత్రికి రామచంద్రాపురం వద్ద బసచేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం, తెదేపా రాష్ట్రనేత కొంకా రమేష్, సీనియర్ నాయకులు వలేటి మధు, గుత్తా కొండయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, యూత్‌నేత కాకుమాని హర్ష, మాజీ ఎంపీటీసీ వలేటి నరసింహం, ఎస్సీ నాయకుడు కూచిపూడి సుందరరావుతోపాటు పలువురు ఉన్నారు.

## యువగళం పాదయాత్రకు అపూర్వస్వాగతం



**జలదంకి, జులై11, ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు జలదంకి మండలంలో మంగళవారం అపూర్వ స్వాగతం లభించింది. సాయంత్రంవేళ కావలి రూరల్‌మండలం రాజువారిచింతలపాళెం దాటుకొని రామవరప్పాడు పొలిమేర్లలో అడుగిడగానే ఉదయగిరి నియోజకవర్గ వై.సి.పి రెబల్ ఎం.ఎల్.ఎ మేకపాటి చంద్రశేఖరరెడ్డి, మాజీ ఎం.ఎల్.ఎ, నియోజకవర్గ టి.డి.పి ఇన్‌చార్జ్ బొల్లినేని.వెంకటరామారావులు వేదమంత్రోశ్చరణమద్య మద్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి, తిలకందిద్దారు. నియోజకవర్గంలోని రామవరప్పాడులో నారాలోకేష్ అడుగుపెట్టగానే అప్పటివరకు ఆయనకోసం వేచివున్న టి.డి.పి శ్రేణులు, నందమూరి అభిమానులు, ప్రజలు ఒక్కసారిగ ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. కేరళ వాయిద్యాలు, కోయడాన్సుల మద్య పాదయాత్ర ముందుకు సాగింది. గ్రామ బస్టాండ్‌సెంటర్‌లో పెద్దఎత్తున వేచివున్న రైతులు, మహిళలకు ఆయన కరచాలనంచేశారు హరిజనవాడ సమీపంలో కాలనీవాసులు ఆయనను చూసేందుకు ఎగబడ్డారు. అనంతరం యాత్ర చోడవరం చేరుకుంది. అక్కడ మేళతాళాలతో గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. గ్రామరైతులు యువనేత లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. సోమశిల ఉత్తరకాలువ కలిగిరి నుండి క్రాకుటూరు మీదుగ తిమ్మసముద్రం వరకు వచ్చి ఆగిపోయిన వైనాన్ని వారు లోకేష్‌దృష్టికి తీసుకువచ్చారు. మీరు అధికారంలోకి వచ్చాక కాలువ నిర్మాణాన్ని సాగించి తిమ్మసముద్రం, కేశవరం, చోడవరం(ఎర్రచురువు), ఊరచెరువు, రామవరప్పాడు చెరువులకు నీరందించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు. స్పందించిన లోకేష్‌వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అదికారంలోకి వచ్చాక ఇరిగేషన్ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారని అన్నారు. మేము అదికాంలోకి రాగానే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాత్రివేళ గ్రామ పడమటి శివార్లలో బసచేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పులిగుంట మధురెడ్డి, మాజీ అధ్యక్షుడు పూనూరు భాస్కర్‌రెడ్డి, సీనియర్‌నేత వంటేరు జయచంద్రారెడ్డి, రామవరప్పాడు పార్టీనేత రవి, చోడవర నేతలు గువ్వల వెంకట్రమిరెడ్డి, జాజుల శివరామయ్య, మర్రి రామారావుమర్రి మాలకొండయ్య, మందపల్లి మదన్, గడ్డం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి




**కందుకూరు, జూలై11, ప్రభాతవార్త** ఈ నెల 15,16తేదీల్లో కందుకూరు నియోజకవర్గంలో జరగబోయే యువగళం పాదయాత్రలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కందుకూరు టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కందుకూరు పట్టణంలో మంగళవారం సాయంత్రం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణంలోని కోవూరురోడ్డులోని సాయిబాబాగుడి వద్ద నుండి ఆర్టీసి బస్టాండ్, పోస్టాఫీస్ సెంటర్ మీదుగా ఎన్‌టిఆర్ విగ్రహం వరకు పాదయాత్ర జరిగింది. అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగేళ్లుగా విధ్వంసపాలన జరుగుతోందని, అన్ని వర్గాల ప్రజలు దోపిడీకి, అవమానాలకు గురవుతున్నారన్నారు. ధరలు, చార్జీలు విపరీతంగా పెంచేయడంతో సామాన్యప్రజలు బ్రతికే పరిస్థితి లేదని, పంచభూతాలతోపాటు ప్రజలు ఆస్తులను కూడా జగన్ అండ్ గ్యాంగ్ దోచుకుంటున్నారని మండిపడ్డారు. అనంతరం దివి శివరాం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు కల్పించినా లోకేష్ పాదయాత్ర 2వేల కిలోమీటర్లు చేరుకోవడం గొప్ప విషయమన్నారు. లోకేష్‌ను అడ్డుకోవటానికి ఎన్నో కుట్రలు పన్నారని, కేసులు పెట్టారనితెలిపారు. అయినా టిడిపి కుటుంబసభ్యులు లోకేష్‌ను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారన్నారు. ప్రజలు కూడా ఎదురొచ్చి మద్దతు ప్రకటిస్తున్నారని జరగనున్న పాదయాత్ర సూపర్ సక్సెస్ అవుతుందని శివరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, చిలకపాటి మధు, చదలవాడ కొండ య్య, షేక్.రఫీ, కూనం నరేంద్ర, పార్టీ నాయకులు ముచ్చు శ్రీను, వడ్డేళ్ళ రవిచంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్.సలాం, చుండూరి శ్రీను, రావుల రవి, సవిడిబోయిన వెంకటకృష్ణ, మహిళా కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, పలువురు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ప్రశంసలందుకున్న మలిశెట్టి



**కావలి, జులై 11 ప్రభాతవార్త** కావలి పట్టణంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సంబంధించి 12 లక్షల రూపాయల స్వీయ నిధులతో కావలి మాజీ ఎయంసి చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా రూపొందించి ఏర్పాటు చేసిన కటౌట్లు కేక పుట్టించాయి. కావలి ఓవర్ బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన నారా లోకేష్ ఒక్క కటౌటే 4 లక్షల లోపల ఖర్చు పెట్టి ఏర్పాటు చేయడంతో నారా లోకేష్ మలి శెట్టిని ప్రశంసించారు. సోమవారం రాత్రి ఈ కటౌట్ దగ్గరకు మలిశెట్టిని నారా లోకేష్ పిలిపించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఓవర్ బ్రిడ్జిని పసుపు లైట్లతో అలంకరించడంతో నారా లోకేష్ ఫిదా అయ్యారు. ఈ కటౌట్ కావలి ప్రజల్ని ఎంతగానో ఆకర్షించింది. పట్టణ జాతీయ రహదారిపై డివైడర్లపై కటౌట్లు ఏర్పాటు చేసి మలిశెట్టి తన ప్రత్యేకతను మరోసారి చాటిచెప్పారు. కావలి పట్టణానికి చెందిన మలిశెట్టి యువగళం పాదయాత్ర ఒక బృందానికి నాయకుడుగా వ్యవహరిస్తూ పాదయాత్ర విజయవంతానికి అహర్నిశలు పాటుపడుతూ టిడిపి రాష్ట్ర నాయకుల ప్రశంసలు అందుకుంటున్నారు.





